క్లుప్తంగా

అభివృద్ధి పనులకు భూమిపూజ



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ లత

కార్వేటినగరం: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎంపీపీ లత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దివిటి వీధిలో రూ.7లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మతో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, వార్డు మెంబర్ అంబిక, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఉద్యోగుల దాతృత్వం

నగరి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పుత్తూరు ఎల్‌ఐసీ మహిళా ఉద్యోగులు స్థానిక శిరీడ్స్ సేవా ఆశ్రమ పాఠశాలకు రూ.10 వేలు విలువ చేసే ఇనుప మంచాలను వితరణగా అందజేశారు. ఎల్‌ఐసీ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి ఎన్.లక్ష్మణకుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఇందుకు నిరంతర కృషి, పట్టుదల అవసరమన్నారు. తమ యూనియన్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు దస్తగిరి, నాయకులు రమాదేవి, ఉషారాణి, మహావాణి, రాజరాజేశ్వరి, మాధవి, గణేష్‌బాబు, రామకృష్ణ, ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు మాసిలామణి, గిరిజ, సుందరి,కల్పనతదితరులు పాల్గొన్నారు.

సామాజిక సర్వేపై శిక్షణ

నగరి : సామాజిక సర్వేపై మండలంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నగరి మండల సీఆర్పీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు శిక్షణ అందించారు. మంగళవారం ఎమ్మార్సీలో ఎంఈఓ నమశ్శివాయం అధ్యక్షతన జరిగిన శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు వెంకటేష్, సెల్వం ఆన్‌లైన్ శిక్షణ ఎలా చేపట్టాలో వివరించారు. సామాజిక సర్వేను పాఠశాల స్థాయిలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, ఇతర కమిటీ సభ్యులతో కలిసి ఎలా పూర్తి చేయాలో తెలియజేశారు.

ఐదుగురు వేటగాళ్ల అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

వెదురుకుప్పం: జంతువులను వేటాడే ఐదుగురు వేటగాళ్లను మంగళవారం వెదురుకుప్పం పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని జక్కిదొన శివార్లలో నక్కలదిన్నె కాలనీకి చెందిన ఐదుగురు అటవీ ప్రాంతంలో రెండు నాటు తుపాకులతో వేటాడేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న వెదురుకుప్పం ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈదాడిలో సురేష్, అర్జున్, చిరంజీవి, సుబ్రమణ్యం, సుమన్‌ను అదుపులోకి తీసుకుని, రెండు నాటు తుపాకులను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితులను కోర్టు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

పాలసముద్రం ఎస్‌ఐగా భారతి



పాలసముద్రం : పాలసముద్రం మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బి.భారతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించి క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరిస్తామని తెలిపారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆహారం



మాట్లాడుతున్న సీడీపీఓ పద్మజ

పుత్తూరు: చిరు ధాన్యాలను తీసుకోవడం ద్వారా శరీరానికి మంచి పోషకాలు అందుతాయని సీడీపీఓ కె.పద్మజ తెలిపారు. పోషణ్ పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక మెయిన్ స్కూల్, కేఎం అగ్రహారం, పరమేశ్వర మంగళం ఏఏడబ్ల్యూ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శరీరంలో పోషక లోపం రాకుండా తల్లులతో పాటు పిల్లలు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల్లో పోషక విలువలు మెండుగా ఉన్నాయని తెలిపారు. వంట సమయంలో కూరగాయలను నీటితో శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం అన్నిచోట్ల ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు గీతాంజలి, రోజారమణి, తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న మానస పుత్రిక గ్రామ సచివాలయం

- ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిట్లోకి తెచ్చిన ఘనత జగనన్నదే
- ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, సమన్వయకర్త కృపాలక్ష్మి



ఆళ్లమడుగులో ట్యాంకును ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే తీసుకురావాలన్న ఆలోచనతో సీఎం జగనన్న ఆలోచనల నుంచి పుట్టిన మానస పుత్రిక గ్రామ సచివాలయాలు అని ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి వ్యాఖ్యానించారు. మంగళవారం మండలంలోని ఆళ్లమడుగు గ్రామ సచివాలయ పరిధిలో సుమారు రూ.2 కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల అభివృద్ధి, సంక్షేమం పట్టని చంద్రబాబు కేవలం పెత్తందార్లకు కొమ్ముకాస్తున్నాడని విమర్శించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న 14 ఏళ్లలో ఏనాడూ ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేయలేదని చెప్పారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టించినట్లు గుర్తు చేశారు. గ్రామస్వరాజ్యానికి ప్రతీక గ్రామ సచివాలయాలు అని ఈ వ్యవస్థ ద్వారా ఉద్యోగాల విప్లవంతో పాటు వలంటీర్ల నియామకం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలను తీసుకొచ్చి పాలనను ప్రజల ముంగిట్లోకి తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సుకుమార్ పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో..

పాలసముద్రం : వైఎస్సార్‌సీపీ విజయానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు కలసికట్టుగా పని చేద్దాం అని గంగాధరనెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆముదాలు, వెంగళరాజుకుప్పం పంచాయతీల్లో పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ తన తండ్రి డిప్యూటీ సీఎం కె.నారాయణ స్వామి నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు చేశారు. తన తండ్రిని ఆదరించినట్లే తననూ ఆశీర్వదించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు సర్పంచ్ అనురేఖ, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ లిల్లీ, మాజీ ఎంపీటీసీ కృష్ణమ్మ పూలమాల వేసి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసి యాదవ్, నాయకులు పుత్తూరు కేశవరెడ్డి, అరుల్, చంద్రశేఖర్‌రాజు, షణ్ముగరెడ్డి, జనార్ధ నాయుడు, మురళి, వేణు, పయణి, ధనపాల్, శేఖర్, ఆనస్టిరాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాన్న అడుగుజాడల్లో ..

గంగాధర నెల్లూరు: తన తండ్రి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి ఆశీర్వాదంతో ప్రజలకు సేవ చేసేందుకు వస్తున్న తనను ఆదరించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి అన్నారు. మండలంలోని శ్రీ సిద్ధేశ్వరస్వామి కొండ గ్రామంలో మంగళవారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మునిరాజారెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ చిన్నమ్మ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కోదండన్, గ్రామ సర్పంచ్ రామక్క గోవిందన్, జిల్లా జేసీఎస్ కన్వీనర్ దినేష్ రెడ్డి, మండల బూత్ కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, రైతు భరోసా మండల అధ్యక్షుడు బలరాం రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ వేలు మొదలియార్ పాల్గొన్నారు.

ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేను..

వెదురుకుప్పం: ఓ పేద కుటుంబానికి చెందిన దళితున్ని ఇంతలా ఆదరించి అభిమానించిన మీ రుణాన్ని ఏమిచ్చినా తీర్చుకోలేనని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని ఆళ్లమడుగు గ్రామ సచివాలయ పరిధిలో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, నాగార్జున కాలనీలో మురుగునీటి కాలువ, ఆళ్లమడుగులో రూ.25 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు, రూ.40 లక్షలతో నిర్మించిన మురుగునీటి కాలువను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి కింద నలుగురికి చెక్కులను అందజేశారు.

వాసుదేవరెడ్డి సేవలు అభినందనీయం..

విదేశాల్లో ఉంటూ తన పుట్టిన గ్రామానికి ఎన్‌ఆర్‌ఐ వాసుదేవరెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉన్నత చదువులు చదివి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం నిజంగా ఎనలేనిదన్నారు. నాగార్జున కాలనీ, బుచ్చిరెడ్డికండ్రిగ, ఆళ్లమడుగు గ్రామాల్లో వాసుదేవరెడ్డి తన సొంత నిధులు రూ.9 లక్షలు వెచ్చించి నిర్మించిన ఆర్‌ఓ ప్లాంట్లను ప్రారంభించారు. ఈసందర్భంగా దాత వాసుదేవరెడ్డి భార్య దీపను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు.

500 టీషర్టుల పంపిణీ

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షురాలు భారతి ఆధ్వర్యంలో జగనన్న స్టిక్కర్లతో ముద్రించిన టీ షర్టులను మంత్రి నారాయణస్వామి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుకుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ఎంపీటీసీ రమణమ్మ, సర్పంచ్‌లు నవనీతమ్మ, భారతి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, నాయకులు ఎర్రయ్య, రామచంద్రారెడ్డి, నాగరాజు, దామోదరరెడ్డి, దేవరాజరెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, డీడీఓ మోహన్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృపాలక్ష్మి



చెక్కులు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

మంచి చేస్తున్నాం..మరోసారి మద్దతివ్వండి



జగనన్న సమావేశ మందిరం ప్రారంభోత్సవంలో మంత్రి రోజా

– మంత్రి ఆర్‌కే రోజా

నగరి : మంచి పనులు చేస్తున్నాం.. మరోసారి వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వమని ప్రజలను అడుగుతున్నాం అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కీళపట్టులో రూ.34 లక్షల వ్యయంతో నిర్మించిన జగనన్న సమావేశ మందిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగనన్న సమావేశ మందిరంలో ఎలాంటి ఖర్చులు లేకుండా ఉచితంగా శుభ కార్యాలు, వేడుకలు నిర్వహించుకోవచ్చన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. గతంలో పాలించిన పార్టీలు ఇచ్చిన హామీలు నెరవేర్చాయా ? అని సమావేశానికి హాజరైన వారిని ప్రశ్నించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేరన్నారు. ఎందుకంటే హామీలు నెరవేర్చిన నేత జగనన్న ఒక్కరు మాత్రమే అన్నారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు అప్పుడే చేయలేనిది ఇప్పుడు చేస్తానంటున్నారని, అరచేతిలో వైకుంఠం చూపుతూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని మోసపోవద్దని హెచ్చరించారు. తమ పాలనలో చెప్పిన హామీలు నెరవేర్చడంతో పాటు కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని ప్రజలకు అందించామన్నారు. నగరిలోనే ఆర్డీఓ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం, ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటు చేయించి స్థానికులు చిత్తూరుకు వెళ్లే పనిలేకుండా చేశామన్నారు. ఆక్సిజన్ ప్లాంటు, డయాలసిస్ సెంటర్‌ను నగరి ఏరియా ఆస్పత్రిలోనే ఏర్పాటు చేశామన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తున్నాం గనుకే మరోసారి మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. ప్రజల మేలు కోసం ఎన్నో బటన్‌లు నొక్కిన జగనన్నకు మద్దతుగా నిలుస్తూ వచ్చే ఎన్నికల్లో రెండు బటన్లపై నొక్కి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చాలన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్, నాయకులు చంద్రారెడ్డి, కౌన్సిలర్ అన్నెమ్మ, ఇంద్రారెడ్డి, మురుగ, ఎస్సీ ఆనంద్‌కుమార్, దేశమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

– డిప్యూటీ సీఎం నారాయణస్వామి



భావన తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

పెనుమూరు(కార్వేటినగరం) : ముఖ్యమంత్రి సహాయనిధి రిలీఫ్ ఫండ్ పేదలపాలిట సంజీవిని లాంటిదని, ఆపదలో ఉన్న కుటుంబానికి సీఎం జగనన్న అండగా నిలుస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని గుట్టకింద పల్లి గ్రామానికి చెందిన గిరిబాబు, అమ్ములు దంపతుల కుమార్తె భావన నరాల సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.25 వేల చెక్కును అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదలను అక్కున చేర్చుకుని ఆపదలో అండగా నిలుస్తున్న సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని సూచించారు. వెంటనే వైద్యసేవలు అందించాలని, ఆమె ఆరోగ్యం కుదట పడేవరకు అన్నివిధాలా తాను ఆదుకుంటానని భావన కటుంబ సభ్యులకు మంత్రి భరోసా కల్పించారు.

న్యాయవాదిపై దాడి హేయనీయం



నిరసన వ్యక్తం చేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

నగరి : బార్ అసోసియేషన్ సభ్యులపై దాడి చేయడాన్ని, కానిస్టేబుల్ దూషించడాన్ని ఖండిస్తూ నగరి బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం విధులను బహిష్కరించి కోర్టు వెలుపల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యవాసగం మాట్లాడుతూ నారాయణవనం పోలీస్ స్టేషన్‌లో నగరి బార్ అసోసియేషన్ సభ్యుడు టీ.లోకేష్ మీద దాడి జరిగిందని, నింద్ర పోలీస్ స్టేషన్‌లో బార్ అసోసియేషన్ సభ్యులు ఈజీ బాబును అసభ్య పదజాలంతో దూర్భాషలాడారని వీటిని బార్ అసోసియేషన్ ఖండిస్తుందన్నారు. అందుకు నిరసన వ్యక్తం చేస్తూ న్యాయవాదులు బార్ అసోసియేషన్ సభ్యులంతా నేడు విధులను బహిష్కరించామన్నారు. బాధితులు, కక్షిదారుల తరఫున న్యాయవాదులే హాజరవుతారని, న్యాయవాదులు రాకూడదంటూ దురుసుగా వ్యవహరించడం విడ్డూరమన్నారు. ఇకనైనా పోలీసులు తమ తీరును మార్చుకుని న్యాయవాదులకు తగిన సహకారించాలని అప్పుడే ప్రజలకు న్యాయ, పోలీసు వ్యవస్థల మీద నమ్మకం వస్తుందన్నారు. నగరి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వేలాయుధం, కార్యదర్శి జానోజోష్, సహకార్యదర్శి కే.రాము, కోశాధికారి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యం



రోగులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది

పెనుమూరు(కార్వేటినగరం): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం కామచిన్నయ్యపల్లి సచివాలయ ఆవరణంలో చేపట్టిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు తిరునాళ్లను తలపిస్తున్నాయని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని అత్యధికంగా తరలివచ్చి చికిత్స పొందుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం జగన్ లక్షల కోట్లు వెచ్చించి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆయుష్మాన్‌భవ కార్డును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వాటి ద్వారా ఏ రాష్ట్రంలో అయినా రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందవచ్చని తెలిపారు. అలాగే రోగులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం శిబిరంలో అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్‌ను ఎంపీడీఓతో పాటు వైద్యాధికారులు సందర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్‌నాయుడు, డాక్టర్ మీనా సయ్యద్, ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, ఈఓపీఆర్డీ మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పలువురు రోగులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ



నగరి కశింమిట్ట వద్ద పట్టాలు అందుకున్న వారితో కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది

నగరి : పట్టణంలోని కశింమిట్ట సచివాలయ పరిధిలో 3, 4, 5 వార్డుల్లో, 17వ వార్డు కరకంతాపురం సచివాలయ పరిధిలో రిజిస్టరు అయిన ఇళ్లపట్టాలను ఆయా వార్డు కౌన్సిలర్లు లబ్ధిదారులకు అందజేశారు. నాలుగు వార్డుల్లో 178 మంది మహిళలు పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇప్పటి వరకు దేశచరిత్రలో ఇన్ని పట్టాలు ఇచ్చిన నాయకులు లేరని, ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన నాయకులు లేరని అన్నారు. ఇంతమంది మహిళలు నేడు ఒక ఆస్తికి యజమానులు అయ్యారంటే అది సీఎం జగనన్న చలవే అన్నారు. కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, దయానిధి, మునికృష్ణారెడ్డి, మురుగ, కోఆప్షన్ సభ్యులు ఎల్లప్పరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



నింద్ర: మహిళలకు చేయూత చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి

నింద్ర: మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సీఎం జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం నింద్ర ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న లక్ష్యంతో సీఎం జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అందుకోసమే మహిళలకు వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలు అందించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. అనంతరం ఆయన మొత్తం 1,988 మందికి సభ్యులకు సంబంధించిన రూ.13.91 కోట్ల మెగా చెక్కును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు బాగుంటే వారి కుటుంబాలు బాగుంటాయని, కుటుంబాలు బాగుంటే ఆ ఊరు బాగుంటుందని, ఊర్లు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న గొప్ప ఆలోచనతో జగనన్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్నారని తెలిపారు. ఈ పథకాలన్నీ మళ్లీ కొనసాగాలంటే 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.

ఇంటి పట్టాలు పంపిణీ..

నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదే అని రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా కట్టిస్తోందన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, తహసీల్దార్ నాగమణి, ఎంపీడీఓ భవానీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, కోఆప్షన్ సభ్యులు అనిల్, జిల్లా కార్యదర్శి మేరీ, ఎంపీటీసీ విజేష్, సర్పంచ్ వసంతమ్మ, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, మండల కన్వీనర్ వేణురాజు, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, ఏపీఎం చంద్రకళ, మండల కన్వీనర్ వేణురాజు, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం, మండల మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: మండల కేంద్రమైన నింద్ర గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ బాబురెడ్డి, జిల్లా కార్యదర్శి మేరి, శివలింగ ఆచారి, సుబ్రమణ్యం యాదవ్, దాము రెడ్డి, వెంకటేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే రామరాజ్యం



పుత్తూరులో కేక్ కట్ చేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రామరాజ్యానికి పునాది పడిందని, ఇది కలకాలం కొనసాగాలంటే జగనన్న నాయకత్వాన్ని ప్రతిఒక్కరూ బలపరచాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన క్రీడా శాఖ మంత్రి ఆర్‌కే రోజా పిలుపునిచ్చారు. మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పుత్తూరులో వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నైతిక విలువలతో కూడిన జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. జగనన్న పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని, ఫలితంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో పటిష్ట పడిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడంలో కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్లు డి.శంకర్, డి.జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, ఎంఎల్‌ఓ దిలీప్, సచివాలయ కన్వీనర్ ఏకాంబరం, కౌన్సిలర్లు బాలాజీ, చిట్టిబాబు, గుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, మనోహర్‌రెడ్డి, మునిరత్నం, జయబాబు, ప్రసాద్, చిన్నా, ఎస్‌కేపీ బా బు, లక్ష్మణమూర్తి, బుజ్జి, ఏకాంబరం పాల్గొన్నారు.

వడమాలపేటలో..

పుత్తూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపనతో సంక్షేమ పాలనకు పునాది పడిందని వడమాలపేట మండల పార్టీ కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి అన్నారు. మంగళవారం వడమాలపేట మండలం కాయంపేట జగనన్న కాలనీలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు సురేష్‌రాజు, నందయ్య, సుధీర్‌రెడ్డి, ఉమాపతి, లోకేష్, వేణు, బత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ స్థాపన ఓ ప్రభంజనం

పాలసముద్రం : దేశంలో, రాష్ట్రంలోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం ఓ ప్రభంజనం అని వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్ తెలిపారు. మంగళవారం వారు మండలంలోని రాచపాళెంలో వైఎస్సార్‌సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవిందరాజు, సర్పంచ్ అయ్యప్ప, షణ్ముగరెడ్డి, చంద్రశేఖర్‌రాజు, ఆనంద్, గోపాల్, రవిరెడ్డి, ధనుంజయులు, లోకిదాస్, పద్మనాభ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ వేడుకలను మండల పార్టీ కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి భారీ కేక్ కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ద్రాక్షాయణి, జిల్లా కోఆప్షన్ మెంబర్ అమీన్, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, యతీశ్వర్‌నాయుడు, జమున, మీనాకుమారి పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం: మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను మండల కన్వీనర్ మణి అధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్‌కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి కుప్పయ్య, నాయకులు శేషాద్రి, జనార్ధన్, మణి, ఉమాపతి, బాబు, రాము, కరుణాకర్, యుగంధర్, ధనుంజయులు పాల్గొన్నారు.



శ్రీరంగరాజపురంలో..



పెనుమూరులో..



వడమాలపేట: వైఎస్సార్‌కు నివాళులు